తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం 15 నవంబర్ 2025
పేజీలు : 8



## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మనమంతా కలిసి కృషి చేయాలి

○ కొత్తపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,నవంబర్ 14(జనంసాక్షి) :** పిల్లల ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు మన మంతా కలిసి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళికాబద్ధంగా మనమంతా కలిసి పనిచేయాలని అన్నారు. పిల్లల హాజరు, పాఠశాలలో నాణ్యమైన బోధన, ఆంగ్ల బోధన, కెరియర్ గైడెన్స్ వంటి వివిధ అంశాలలో విద్యార్థులకు తోడుగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు విద్యార్థులు రాని పక్షంలో వెంటనే ఫాలో అప్ చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే బోధనలో నాణ్యత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందనీ , పిల్లలకు పాఠ్యాంశాలు, అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులలో కూడా మార్పులు చేస్తున్నామని అన్నారు. పిల్లలు ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం సాధించేందుకు అవసరమైన అన్ని రకాల సహకారాలు అందించాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరియర్ గైడెన్స్, ఎక్స్పోజర్ విజిట్స్ చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ పాఠశాల లోని విద్యార్థులకు దీటుగా మన పిల్లలకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు తల్లిదండ్రులు రెగ్యులర్ గా హాజరు కావాలని కలెక్టర్ కోరారు. పిల్లలపై శ్రద్ధ వహిస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పాటు ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా కొంత బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనంతోపాటు విద్యను కూడా అందించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

○ సెర్ఫ్ కార్యకలాపాల పై సమీక్ష చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,నవంబర్ 14(జనంసాక్షి) :** జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సెర్ఫ్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళ సంఘాలు బలోపేతం ఏవిధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రతి మహిళా సంఘం ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు కృషి చేయాలని అన్నారు. నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ లో ఎంట్రీ చేయాలని అన్నారు. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాల రికవరి వసూలు 100% చేయాలని, జిల్లాలో ఎన్.పి.ఏ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్దిదారులకు బ్యాంకు లింకేజీ రుణాల అందించాలని, ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సహకరించాలని అన్నారు. స్త్రీనిధి రుణాల పంపిణీలో రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో పెద్దపల్లి జిల్లా నిలిచినందుకు ఏపిఎం, డిపిఎం లను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి గ్రామీణ అభివృద్ధి అధికారి నరేందర్, అదనపు డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గ్రాండ్ విక్టరీ తో ఇక కాంగ్రెస్ కు తిరుగులేదు

స్థానిక ఎన్నికల్లోను జూబ్లీహిల్స్ ఫలితమే పునరావృతం

ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన నవీన్ యాదవ్ కు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన వెలిచాల



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 14 (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గ్రాండ్ విక్టరీ సాధించడంతో ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ కు తిరుగులేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకెళ్తారని తెలిపారు. శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ గడ్డ కాంగ్రెస్ అడ్డ అని అక్కడి ప్రజలు నిరూపించారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టారని ఆనందం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 25 వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్ కు రాజేందర్ రావు హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి సింపతి ఏమాత్రం పని చేయ లేదని ప్రజలు ఆదరించలేదని పేర్కొ న్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక జరిగిన రెండు ఉప ఎన్నికల్లో నూ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం రికార్డు అని రాజేందర్రావు అన్నారు. నవీన్ యాదవ్ అతని తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ పై బీఆర్ఎస్ నేతలు విష ప్రచారం చేశారనీ, వాటిని జూబ్లీహిల్స్ ప్రజలు తిప్పి కొట్టారని బీఆర్ఎస్ నేతలకు తగిన గుణపాఠం చెప్పారని మండిపడ్డారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి , పిసిసి అధ్యక్షులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతి ఒక్కరికి రాజేందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి జూబ్లీహిల్స్ లో అన్ని వర్గాల ప్రజలు మైనార్టీలు, సినీ పరిశ్రమకు చెందిన వారు ప్రతి ఒక్కరు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇక రాబోయే రోజుల్లో మరింత రెట్టింపు ఉత్సాహంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తారని రాజేందర్ రావు తెలిపారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని రాష్ట్రంలో తిరుగు లేదని రాజేందర్రావు పేర్కొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపుపై హర్షం వ్యక్తం చేసిన మొలుగూరి సదయ్య..



**జమ్మికుంట, నవంబర్ 14 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పై కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అద్యక్షులు మొలుగూరి సదయ్య హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అమలులో ప్రజలు అభివృద్ధి ఫలాలు పొందిన విషయం చెప్పకనే చెప్పినట్టుగా జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే దీనికి నిదర్శనం అని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీబ్లాక్ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కమాన్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**మంథని, (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడంతో పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం, స్థానిక బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్యాల తిరుపతి, అంబీర్ శ్రీనివాస్, అబ్దుల్ రఫీక్, దాసరి గట్టయ్య, సయ్యద్ ఇక్బాల్, కుక్క రవి, కటకం రవి, శవ శంకర్, బొల్లపల్లి తిరుపతి గౌడ్, అనవేని లక్ష్మీరాజం, మల్యాల మహేష్ గౌడ్, పంజా సాయిరాం గౌడ్, కోలా నర్సాగౌడ్, చాట్ల గట్టయ్య, చిగురు రవి, ఎండి.ముజాహిద్, బంగారు గట్టయ్య, బోనాల సత్యం, మీరజ్ అహ్మద్ ఖాన్, మల్యాల రాజేష్, చిప్పకుర్తి కనుకయ్య, చిందం సతీష్, రామస్వామి, రఫిక్ సోహెల్, బుర్ర సిద్ధార్థ, గఫూర్ తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచితంగా మధుమేహ నిర్ధారణ పరీక్షలు



**పిట్లం నవంబర్ 14(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని అంతర్జాతీయ మధుమేహ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో త్రిశూల్ హాస్పిటల్ నందు 60 మందికి ఉచితంగా మధుమేహ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అందులో 20 మంది రోగులకు ఉచితంగా నెలకు సరిపడే మందులు అందజేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు నారాయణ తెలిపారు. త్రిశూల్ హాస్పిటల్ అధినేత మార్గాల దయానంద్ మాట్లాడుతూ ప్రస్తుతం మానవళిని పీడిస్తున్న వ్యాధులలో మధుమేహం మొదటి స్థానంలో నిలుస్తున్నది పేర్కొన్నారు. భారతదేశంలో రోజురోజుకు ఈ వ్యాధి యువతను భయభ్రాంతులకు గురి చేస్తుందని తెలిపారు ముందస్తుగా వ్యాధిని గుర్తించి అదుపులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, డిస్టిక్ చైర్మన్ కిషన్, కార్యదర్శి బాలు, కోశాధికారి మారుతి రెడ్డి, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భాషిత పాఠశాలలో చిల్డ్రన్స్ డే సంబరాలు



**ఆర్మూర్, నవంబర్ 14 ( జనంసాక్షి):**ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాలలో బాలల దినోత్సవం,ఒలింపియాడ్,అకాడమిక్ ఎక్సలెన్స్ మెడల్స్ ప్రదానోత్సవం క్షత్రియ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని,విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటపాటలతో అలరించారు.పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి,ఒలింపియాడ్ అకడమిక్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు.పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ చిల్డ్రన్స్ డే ను నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా జరుపుకుంటామన్నారు.విద్యార్థులు చదవడం రాయడం మాత్రమే కాకుండా అన్ని విషయాలపై పరిజ్ఞానం ఉండాలన్నారు. విద్యార్థులు ఒక్కొక్కరిలో ఒక్కో ప్రత్యేకత ఉంటుందని, విద్యార్థుల ప్రాథమిక విద్యలో టీచర్లతో పాటు తల్లిదండ్రుల ప్రాముఖ్యత కూడా ఉంటుందన్నారు. విద్యార్థులు ఒలంపియాడ్ లో సాధించిన విజయాలు పాఠశాల ప్రతిష్టను మరింత పెంచాయి అంతేకాకుండా ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను చేరుకోవడానికి శ్రీ భాషిత పాఠశాల నిరంతరం ప్రోత్సహిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపల్స్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న సామాజిక నిరుపేద ఉద్యమ కారుడు

### మంగళి చంద్రమౌళిమాదిగ

**గంభీరావుపేట నవంబర్ 14 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభరావుపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన లిమంగళి చంద్రమౌళి మాదిగలి గత నాలుగు దశబ్దాలుగా ఎమ్మార్పీఎస్ పోరాటం లో గంభీరావుపేట మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిరంతరం కష్టపడి కృష్ణ మాదిగ చేసిన పోరాటంలో ఎన్నోసార్లు పోలీస్ లతో లాఠీఛార్జ్ పలుమార్లు అరెస్ట్ లు అయినా కుటుంబ పరిస్థితి ఆర్థికంగాబాలేకున్నా జాతి కోసం శక్తికి మించి పని చేసిందుకృష్ణ మాదిగ ఇచ్చిన ప్రతి పిలుపును ఒక్క ఛాలెంజ్ తీసుకొని తినానికి తిండి, ఆర్థిక పరిస్థితి బాగాలేకున్న ఏనాడూ ఉద్యమం లో వెనుకడుగు వెయ్యలేదు ఎన్నో ఇబ్బందులు, ఎన్నో అవమానాలు చేసిన, ఒక్క నిబద్ధత కల్గిన నాయకుడిగా పని చేసినాడుగత 25 రోజులు గా చంద్రమౌళి మాదిగ ఆరోగ్యం బాలేక నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ లో చికిత్స పొందుతున్నాడు హార్ట్ స్ట్రోక్ వచ్చి రెండు స్టాంట్స్ పడినవి,కోలుకుంటుండు అనుకునే సమయంలోనే,కిడ్నీ సమస్య తోపాటు లన్స్ ఇన్ఫెక్షన్ వచ్చి ఆరోగ్యం పరిస్థితి విషమంగా ఉంది కావున అతని ఆర్థిక పరిస్థితి మన



అందరికి తెలిసిన విషయమే నిరుపేద ఉద్యమకారుడిని కాపాడుక ుకోవలసిన బాధ్యత మన జిల్లా ఎమ్మార్పీఎస్ మరియు అన్ని అనుబంధ సంఘాలతో పాటు మానవతావదులు సహకారం ఆవుసురం ఉంది కావున దయచేసి ఒక నిరుపేద ఉద్యమకారుడిని కాపాడుకునేందుకు తోచిన సహాయం అందించవలసిందిగా వేడుకుంటున్నారు ఆర్థిక సాయం చేసేవారు 9704230445 ఫోన్ పే గూగుల్ పే చేయాలని కోరారు

## కాంతి హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



**ఆర్మూర్, నవంబర్ 14 ( జనంసాక్షి):**ఆర్మూర్ మున్సిపల్ పరిధి పెర్కిట్ లో గల కాంతి హైస్కూల్లో బాలల దినోత్సవాన్ని,సెల్ఫ్ గవర్నింగ్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు క్రీడ పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు సెల్ఫ్ గవర్నింగ్ డే సందర్భంగా ఉపాధ్యాయిని, ఉపాధ్యా యురా లుగా బోధనను అందించారు.కాంతి హై స్కూల్ వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ కాంతి గంగారెడ్డి,డైరెక్టర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే సూక్తికి కాంతి హై స్కూల్ ఎప్పుడు కట్టుబడి ఉంటుందని,దేశ భవిష్యత్తు పౌరుల చేతిలో ఉందని వారి అభివృద్ధి దేశ అభివృద్ధి గా భావిస్తామన్నారు .విద్యార్థిని,విద్యార్థులను ప్రాథమిక స్థాయి నుండి శారీరక, మానసిక దృఢత్వానికై వైజ్ఞానిక,సాంస్కృతిక,క్రీడా పోటీలను నిర్వహిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు సహకార సంఘాలు

### పిఏసిఎస్ చైర్మన్ ఒంటరి శపథం రెడ్డి

**పిట్లం నవంబర్ 14(జనం సాక్షి)**రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు సహకార సంఘాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి అని పిఎసిఎస్ చైర్మన్ ఒంటరి శపథం రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని సహకార సంఘం యొక్క 72వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సహకార జెండా ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ సహకార సంఘాలు రైతులకు రుణాలు ఇవ్వడం ఎరువుల అందించడం విత్తనం అమ్మే స్థాయి నుండి పంట కొనుగోలు వరకు సహకార సంఘాలు ముందు వరుసలో ఉన్నాయి అన్నారు రైతులు ఎప్పుడు ఒకే పంట వేయకుండా పంట మార్పిడి విషయంలో సహకార సంఘం రైతులకు ఎల్లప్పుడూ తోడ్పడుందిస్తుంది అన్నారు. సహకార సంఘం కుమ్మరి సాయిరాం లకు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ మారేడు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ రామ్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు





## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకే పట్టం

**ముస్తాబాద్ నవంబర్14( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు మిఠాయిలు పంచిపెట్టి ఈ సందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించారు తన సమీప అభ్యర్థి (బీఆర్ఎస్) పార్టీకి చెందిన మాగంటి సునీత పై విజయం సాధించారు. ఈరోజు ఉదయం ఓట్ల లెక్కింపు ప్రారంభమై అయినప్పటి నుంచి నవీన్ మొత్తం అన్ని రౌండ్లలోనూ కాంగ్రెస్ ఆధిక్యత కొనసాగింది. ఈ పోరులో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పై కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్,25 వేల ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొందారు. మరోవైపు ఏ ఒక్క రౌండ్ లోను మాగంటి సునీత, అధిక్యం దక్కించుకోలేక పోయారు. ఈ గెలుపు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కు కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. దీంతో గాంధీ భవన్ వద్ద కాంగ్రెస్ నేతలతో పాటు కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ స్థానాన్ని కోల్పోగా. బీజేపీ డిపాజిట్ గల్లంతయ్యింది. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామీణ ప్రాంతాలలో మరింత అభివృద్ధి చేసుకొని అవకాశం కల్పించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది చేస్తుంది. నిరుపేదల పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా బాలల దినోత్సవం

**పిట్లం నవంబర్ 14(జనం సాక్షి)**పిట్లం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని 5 ఉన్నత పాఠశాల విద్యార్థులకు జాతీయ సమైక్యత అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అం భారతదేశంలో బాలల దినోత్సవాన్ని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నవంబర్ 14 న జరుపుకుంటారు. పిల్లల పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమకు గుర్తుగా దీనిని నిర్వహిస్తారు. పిల్లలే దేశానికి నిజమైన బలం భవిష్యత్తు అని చాచా నెహ్రూ భావించేవారు 1964 లో ఆయన మరణం తరం నెహ్రూ వారసత్వాన్ని పిల్లల విద్యా, సంక్షేమం కోసం ఆయన చేసిన జీవితకాల%శీ% అంకిత భావాన్ని గౌరవించడానికి భారత ప్రభుత్వం నవంబర్ 14 న బాలల దినోత్సవం గా అధికారికంగా ప్రకటించింది. ఈ కార్యక్రమంలో రీజయన్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్, డిస్టిక్ చైర్మన్ కిషన్, కార్యదర్శి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు



# పారమిత హెరిటేజ్ పాఠశాలలో కనువిందు చేసిన ఆర్ట్ ఎగ్జిబిషన్



**కరీంనగర్, నవంబర్ 14 (జనంసాక్షి):** స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవం పురస్కరించుకుని ఆర్ట్ , క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ను పారమిత విద్యాసంస్థ ల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పారమిత హెరిటేజ్ పాఠశాలలో 6 నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులచే , ఉపాధ్యాయులచే చిత్రించబడిన దాదాపు 700 కి పైగా కళాకృతులను ప్రదర్శిస్తున్నారు. ఈ కళాకృతులలో ముఖ్యంగా మహిళా సాధికారత, ప్రకృతి, పర్యావరణం, వివిధ అంశాలపై వేసిన పెన్సిల్ స్కెచ్ లు, పెయింటింగ్ లు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ... మాటలతో వ్యక్త పరచలేని భావాలను ఆర్ట్ ద్వారా మాత్రమే కళాత్మకంగా వ్యక్త పరచగలమని, ఆర్ట్ ద్వారా మాత్రమే ఎంతటి క్లిష్టమైన అంశాన్నైనా ప్రస్ఫుటంగా వ్యక్త పరచగలమని , అలాగే బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రష్మిత , వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, హన్మంత రావు , ప్రిన్సిపాల్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, ఆర్ట్ టీచర్ అజింక్యా, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంథనిలో స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందడంతో పెద్దపల్లి జిల్లా మంథని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, మాజీ ఎంపీపీ కొండా శంకర్, మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ పెంద్రు రమాదేవి, పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చైర్మన్ మద్దెల రాజయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాజీ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ ఆరెల్లి కిరణ్ గౌడ్‌తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం



**బోయిన్ పల్లి నవంబర్ 14 (జనం సాక్షి)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 22 వేలకుపైగా మెజారిటీ రావడం పట్ల తమ అభ్యర్థిని గెలిపించిన జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.బోయినపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పేల్చి, స్వీట్లు పంచారు. అనంతరం మేడిపల్లి సత్యం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి 22 నెలల ప్రజాపాలనపై ప్రజలు విశ్వాసం ఉంచారు. బీఆర్ఎస్ ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు కాంగ్రెస్‌కే తోడు నిలిచారనీ అన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజల్లో ఉంటామని తెలిపారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ విజయ దుందుభి మోగిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, ముదిగంటి సురేందర్ రెడ్డి, కూస రవీందర్, భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, కొట్టపల్లి సుధాకర్, పులి లక్ష్మీపతి గౌడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్



సదా శివనగర్ నవంబర్ 14 (జనం సాక్షి)తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివ నగర్ నందు తల్లిదండ్రుల ,ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం ఉచితంగా కరెంటు సప్లై చేయడం జరుగుతుంది, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా పాఠశాలల నిర్వహణ కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరుగుతుంది. డిజిటల్ విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. ఇందుకు పిల్లలకు ప్రతిరోజు ఒక గంట సేపు తల్లిదండ్రుల పర్యవేక్షణలో డిజిటల్ డివైస్ ద్వారా విద్య నేర్చుకునేలా చూడాలి .మరియు ఈ మధ్యనే జరిగిన సమ్మేటివ్ 1 పరీక్ష ఫలితాలను కూడా తల్లిదండ్రులకు తెలపడం జరిగింది.

# ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



**జమ్మికుంట, నవంబర్ 14 (జనం సాక్షి):**ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో నెహ్రూ కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన ఒక గొప్ప నాయకుడు,రచయిత, రాజనీతిజ్ఞుడు దేశ పురోభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు.నెహ్రూకు పిల్లలంటే ఎంతో ప్రేమ అని, అందుకే ఆయన పుట్టినరోజు అయిన నవంబర్ 14ను దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. పిల్లల భవిష్యత్తుకు సరైన విద్య, ఆరోగ్యం, పోషకాహారం చాలా ముఖ్యమని ఆయన నమ్మేవారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



**గంభీరావుపేట నవంబరు 14 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం గెలవడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు అమిత్, బీసీ సంక్షేమ శాఖ అధ్యక్షుడు హర్ష హనుమాన్లు, మండల కేంద్రంలో శుక్రవారం రోజు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు, కాంగ్రెస్ పార్టీ రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా విజయకేతనం ఎగరవేస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ తో పాటు మార్కెట్ డైరెక్టర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను అప్పగించిన పోలీసులు



**శంకరపట్నం నవంబర్ 14 (జనంసాక్షి)**శంకరపట్నం మండలం వివిధ గ్రామాలకు చెందిన పలువురికి వారు పోగొట్టుకున్న సెల్ఫోన్లను కేశవపట్నం పోలీసులు వెతికి పెట్టి అప్పగించారు. మొలంగూర్ కి చెందిన చిట్టి రమాదేవి, అంబల్పూర్ కు చెందిన సముద్రాల లక్ష్మణ్, కొత్తగట్టుకు చెందిన రామగిరి సారయ్య లు ఫోన్లు పోగొట్టుకున్నప్పుడు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగా సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్లు పట్టుకొని వారికి అందజేసినట్లు కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు వారి మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న మిస్సయిన వెంటనే (సిఈఐఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అనే పోర్టల్ లో వారి సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసుకుంటే పరిజ్ఞానంతో వారి ఫోన్లను త్వరితగతిన వెతికి పట్టుకోవచ్చని సూచించారు.

# మల్లాపూర్ కళాశాలను సందర్శించిన ఇంటర్ బోర్డు అబ్జార్వర్



**మల్లాపూర్ నవంబర్14 (జనంసాక్షి)** మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం ఇంటర్ బోర్డు అబ్జార్వర్ రమణారావ్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో సమావేశమై అన్ని విషయాలు అడిగి తెలుసుకుని.. సిలబస్, మెరుగైన విద్య తదితర విషయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మార్చిలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షల్లో కళాశాల 100% ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని అధ్యాపకులకు సూచించారు అదేవిధంగా విద్యార్థులు కష్టపడి సాది మంచి మార్కులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్లాపూర్ కు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారుఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ముస్తాబాద్ నవంబర్ 14 (జనం సాక్షి)**ముస్తాబాద్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి రాజి రెడ్డి నెహ్రూ గారి చిత్రపటానికి ఎ నివాళులు అర్పించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ మరియు ఆహ్వాన పత్రిక తయారీ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది





# కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**సుల్తానాబాద్,నవంబర్ 14(జనంసాక్షి) :**
శుక్రవారం,వెలువడిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితాల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ,దాదాపు 25,000 మెజారిటీతో సంచలన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను, అభినందిస్తూ, సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, గర్రెపల్లి మాజీ సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు పడాల అజయ్, గ్రామ పెద్దలు, కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు బాణాసంచా కాల్చి విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో పడాల అజయ్, మాట్లాడుతూ "జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో వచ్చిన విజయం ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద ఉంచిన అపార నమ్మకానికి నిదర్శనం. అభివృద్ధి, పారదర్శకత, ప్రజల సమస్యల పరిష్కారం,ఇవన్నీ మా పార్టీ శాశ్వత లక్ష్యాలు. భారీ మెజారిటీతో గెలిచిన నవీన్ యాదవ్ విజయం ప్రజలు కోరుకున్న మార్పుకు ప్రతీకగా నిలిచిందన్నారు.రాబోయే రోజుల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు నాయకత్వంలో, కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా, ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తూ వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి కట్టుబడి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు సత్యనారాయణ రావు, వీరగోని రమేష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకన్న పటేల్, సింగిల్ విండో మాజీ చైర్మన్ కళ్లేపల్లి జానీ , చక్రధర్, గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన సాదిఖ్ పాషా కు ఘనంగా సన్మానం



**సుల్తానాబాద్,నవంబర్ 14(జనంసాక్షి) :**
మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సాదిఖ్ పాషా కి సూపరింటెండెంట్ గా పదోన్నతి పొంది ముత్తారం మండలానికి బదిలీపై వెళ్తున్న సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ ముస్లిం సోదరులు స్థానిక ఖబ్రస్థాన్ ఈద్గహ్ కమిటీ, జామా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనసన్మానం చేశారు.ఈ సందర్భంగా సాధిఖ్ పాషా మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈద్గహ్ కమిటీ అధ్యక్షులు ముహమ్మద్ ఫహీం,జామా మస్జిద్ అధ్యక్షులు సయ్యద్ సాజీద్ , ఘనీ సహబ్, సినియర్ ప్రైవేట్ వైద్యులుఅజహరుద్దీన్ రిటైర్డ్ సూపరింటెండెంట్ నసీరుద్దీన్ నదీం,మాజీ అధ్యక్షులు ముహమ్మద్ అబ్దుల్ హకీం, డాక్టర్ తాహెర్, సందాని, ముహమ్మద్ నయీమ్,షరీఫ్ బాయ్,అక్బర్ అగ్గు,సయ్యద్ సమీర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సహకారా వారోత్సవాలు

**ఎల్లారెడ్డిపేట, నవంబర్ 14, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని, తిమ్మాపూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో శుక్రవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా ఎల్లారెడ్డిపేట చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, తిమ్మాపూర్ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తిలు సహకార పతాక ఆవిష్కరణలు చేశారు. వారు మాట్లాడుతూ సహకార సంఘాలు ఎల్లప్పుడు అభివృద్ధి పథంలో నడువాలని ఆకాంక్షించారు. భారతదేశంలో గ్రామాల అభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర చాల గొప్పదని వాటితోనే గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సింగిల్ విండో డైరెక్టర్లు లక్ష్మణ్, కళావతి, సిఈవో కొండ శశివర్ధన్‌గౌడ్, ఎల్లారెడ్డిపేట సంఘ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు నేవూరి వెంకటనర్సింహరెడ్డి, ల్యాగల సతీష్, సిఈవో కిషోర్ కుమార్, రాఘవేందర్ పాల్గొన్నారు.



## విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సుల్తానాబాద్,నవంబర్ 14(జనంసాక్షి) :**
మండలం లోని దుబ్బపల్లి గ్రామ శివారులో గలమైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలురు 3లో ఇంటర్ చదువుతున్న నదీమోద్దీన్ అనే అబ్బాయి ప్రమాదవశత్తు లారీ డీకొని మరణించిన నేపథ్యంలో శుక్రవారం, వారి కుటుంబానికి కరీంనగర్ బాయ్స్-3 కళాశాల తరుపున ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ తెలిపారు. వీరికి కరీంనగర్ బాయ్స్- 3తో పాటు కరీంనగర్ బాయ్స్- 1, కరీంనగర్ బాయ్స్ - 2, కరీంనగర్ గర్ల్స్ -2, సిరిసిల్ల గర్ల్స్ కళాశాలలోని ప్రిన్సిపాల్స్ మరియు ఉపాధ్యాయులు కలిసి 1,50,000 రూపాయలను సమీకరించి బాయ్స్-3 ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్, బాయ్స్- 1 ప్రిన్సిపాల్ మహేష్, బాయ్స్ -2 ప్రిన్సిపాల్ సురేష్ విజిలెన్స్ అధికారులు అక్రమ్ పాషా, ఇంతియాజ్ ఖాన్ గార్లు కలిసి నదీమోద్దీన్ చెల్లెలికి అందచేశారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కళాశాలల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందానికి నదీమోద్దీన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.
పిల్లలు పవిత్రమైన హృదయాలు, స్వచ్ఛమైన మనసులు

## జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి గజ్జెల గంగాధర్



**ఎల్లారెడ్డిపేట, నవంబర్ 14, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గజ్జెల గంగధర్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నంబర్ 14న దేశ మొట్టమొదటి నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని గంగధర్ పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు ఏ స్వార్థం లేని పవిత్రమైన హృదయాలను, నిష్కల్మషమైన స్వచ్ఛమైన మనసులని కలిగివుంటారని, నేటి బాలలే ఈ దేశం యొక్క రేపటి భవిష్యత్తు అని అన్నారు. నేటి పిల్లలు ఫోన్ల ద్వారా సామాజిక మాధ్యమాల్లో కాలాన్ని వృథా చేసుకోవద్దని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మంచి విలువలు నేర్చుకొని తల్లితండ్రుల పట్ల ఉపాధ్యాయుల పట్ల తోటి వారిని గౌరవిస్తూ ఉత్తమ వ్యకిత్వాన్ని నిర్మించుకోవాలి అని సందేశమిచ్చారు. ఈ కార్యక్రమంలో కళశాల ఇంచార్జీ క్యాతం సత్యనారాయణ, అధ్యాపకులు వాసరవేణి పరశురాములు, మాదాసు చంద్రమౌళి, నీరటి విష్ణు ప్రసాద్, చెరుకు భూమక్క, బుట్ట కవిత, శ్రీను, అనుముల రవిచంద్ర, సౌమ్య, నాన్ టిచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుపై సంబరాలు

**ఎల్లారెడ్డిపేట, నవంబర్ 14, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు సందర్భంగా స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థీ నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలిపించిన ఓటర్లకు ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రి అజారుద్దీన్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌లు కలిసి జూబ్లిహిల్స్ అభివృద్ధికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, మైనార్టీ నాయకులు రఫీక్, ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు బాబు, బండారి బాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.



## ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్,నవంబర్ 14 (జనంసాక్షి) :**
పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు సాంస్కృతిక, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు, నృత్యాలు,నాటికలు,క్విజ్, డ్రాయింగ్ పోటీలు వంటి విభిన్న కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణ ఆనందోత్సాహాలతో మార్మోగింది. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, "పిల్లలు దేశ భవిష్యత్తు. వారిలోని ప్రతిభను వెలికితీయడం, సృజనాత్మకతను పెంపొందించడం మన అందరి బాధ్యత" అని అన్నారు. ఈ కార్యక్రమం ముగింపులో విజేతలకు బహుమతులు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నెహ్రూ సేవలు దేశానికే ఆదర్శం. ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,నవంబర్ 14(జనంసాక్షి) :**
నెహ్రూ సేవలు దేశానికే ఆదర్శమని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కొనియాడారు.శుక్రవారం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని స్థానిక నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని నెహ్రూ కుటుంబం మొదటి నుండి స్వాతంత్రం కోసం, అట్టడుగు వర్గాల ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం అర్పించారని తెలిపారు. నెహ్రూ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న కాంగ్రెస్ నేతలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్ రావు, చిలుక సతీష్, ముస్త్యా ల రవీందర్, సాయిరీమహేందర్ గాజుల రాజమల్లు అమిరిశెట్టి తిరుపతి, రాజలింగం వేగోళం అబ్బయ గౌడ్ తొర్రికొండ ప్రభాకర్, మెంగాని శ్రీనివాస్ నన్ను తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ లో జూబ్లీ సంబరాలు

సుల్తానాబాద్,నవంబర్ 14(జనంసాక్షి) :
భాను ప్రసాద్ రావు జూబ్లీ నగర్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించడంతో సుల్తానాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీ హిల్స్లో నవీన్ యాదవ్ గెలుపుతో సీఎం రేవంత్ రెడ్డి మీద నమ్మకం పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ గెలుపునకు దోహదం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ దన్నాయక్ దామోదర్ రావు రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న సాయిరి మహేందర్, చింతల రాజు, రఫిక్, గరిగే శ్రీనివాస్,గాజుల రాజమల్లు చిలక సతీష్ తొర్రి కొండ ప్రభాకర్ అమీర్ శెట్టి రాజలింగం తిరుపతి మోబిన్ ఆరేపల్లి కిరణ్ న్యాతరి దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్పీ జిల్లా అధ్యక్షుడిగా కాసిపేట ఉదయ్ నియామకం

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా చల్ల సాయి కృష్ణ



**పెద్దపల్లి,నవంబర్ 14(జనంసాక్షి) :**
తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని శుక్రవారం ప్రకటించింది. పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న జారీ చేసిన ఉత్తర్వుల మేరకు,మంథని ఉప్పట్ల గ్రామానికి చెందిన కాసిపేట ఉదయ్ ని జిల్లా అధ్యక్షుడిగా,సుల్తానాబాద్ పట్టణానికి చెందిన చల్ల సాయి కృష్ణను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు పార్టీ ప్రకటించింది.గతంలో తీన్మార్ మల్లన్న టీమ్‌లో జిల్లా ఉపాధ్యక్షుడిగా విస్తృత కార్యక్రమాలు,పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం ఉదయ్‌కి ఉంది. ఆయనకు ఈ కీలక పదవి కట్టబెట్టడం ద్వారా జిల్లాలో పార్టీ కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.ఈ సందర్భంగా మాట్లాడిన కాసిపేట ఉదయ్,తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన టి.ఆర్.పి వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రత్యేక కార్యాచరణ తో జిల్లాలో పార్టీని ముందుకు తీసుకెళ్తానని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సత్తా చాటే విధంగా మండల స్థాయి కమిటీలతోపాటు సభలు,సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులను తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గుండావేణ స్వామి,అడ్లూరి గంగారం,శివ దాస్,పోల్ దాసరి రాజయ్య, పూరెల్ల శ్రీనివాస్ గౌడ్,భూపెల్లి ప్రసాద్,బెజ్జంకి రమేష్,కందికట్ల రమేష్,మారుతి,మురళి, సాయి,ప్రవీణ్,నర్ల శ్రీనివాస్,నర్ల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుక




**పెద్దపల్లి,నవంబర్ 14(జనంసాక్షి) :**
జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా గాయత్రి విద్యానికేతన్‌లో బాలల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది చిన్నారులు వివిధ వేషధారణల్లో పాల్గొని అలరించారు. డాక్టర్, టీచర్, లాయర్, అడ్వకేట్, పోలీస్ ఆఫీసర్, మిలిటరీ ఆఫీసర్‌లతో పాటు జాతీయ నాయకులు, గొప్ప రాజులు, చక్రవర్తుల వేషధారణలో కూడా చిన్నారులు ఆకట్టుకున్నారు. సమాజంలో ఉన్న వివిధ అంశాలను ప్రతిబింబిస్తూ పిల్లలు చేసిన అభినయాలు అందరినీ అబ్బురపరిచాయి.చిన్నారుల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని వారు తెలిపారు.ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రజనీ దేవి మాట్లాడుతూ "నేటి బాలలే రేపటి పౌరులు. చిన్నప్పటినుండే మన సంస్కృతి, మంచి విలువలు, సమాజానికి ఉపయోగపడే విషయాల పట్ల అభిరుచి పెంచే విధంగా మా స్కూల్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది" అని తెలిపారు.చైర్మన్ అల్లంకి శ్రీనివాస సార్ మాట్లాడుతూ, "నేటి బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత. పిల్లలను సత్పథంలో నడిపితే మనం సమాజానికి చేసిన సేవగా భావించాలి" అన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ అల్లంకి శ్రీనివాస, కరెస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్, వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక, ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు తో రైతుల ఆదాయానికి ఊరట

**- పంట మార్పిడి పై రైతులు దృష్టి సారించాలి - సన్న వడ్లకు 500 బోనస్ తో కలిపి 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లోకి**

**- ప్రతి రైతు ఆయిల్ ఫామ్ ను సాగు చేయాలి - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**





**సుల్తానాబాద్,నవంబర్ 14 (జనంసాక్షి) :**
72వ అఖిల భారత వారోత్సవాల సందర్భంగా శుక్రవారం సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో ఆయిల్ ఫామ్ వ్యవసాయ. పైన రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు జిల్లా ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా సహకార సంఘం అలాగే తిరుమల ఆయిల్ కేం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో రైతుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమానికి.ప్రత్యేక అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై మాట్లాడుతూ "నియోజకవర్గం మొత్తం ఆయిల్ పామ్‌కు అనుకూలం %–% రైతులు అడుగులు ముందుకు వేయాలి"ఆయిల్ పామ్ సాగు భవిష్యత్ రైతు ఆదాయానికి బలమైన ఆధారం అవుతుందని స్పష్టం చేశారు. అధిక దిగుబడులు, స్థిరమైన ఆదాయ వనరుల కల్పనలో ఈ పంట కీలకమని వివరించారు. మండలంలోని అనేక ప్రాంతాల్లో ఈ పంట విస్తరణకు విస్తృత అవకాశాలు ఉన్నందున రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు."ధాన్యం కొనుగోలు – 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లో నిధులు" : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని తెలిపారు."రైతుల కష్టానికి విలువ ధాన్యం కొన్న 48 గంటల్లోపే డబ్బులు మీ ఖాతాల్లో జమవుతాయి.రైతు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది" అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.నిపుణుల సూచనలు – శాస్త్రీయ పద్ధతులే లాభదాయకం : కార్యక్రమంలో ఉద్యాన, వ్యవసాయ నిపుణులు ఆయిల్ పామ్ నాటే విధానం, నీటి వినియోగం, భూసార పరిరక్షణ, పురుగుమందుల నియంత్రణ, అధిక దిగుబడికి పాటించాల్సిన సూచనలను రైతులకు వివరించారు.– రైతుల్లో కొత్త ఉత్సాహం : ఈ అవగాహన సదస్సుతో రైతుల్లో భారీ ఆసక్తి కనిపించింది. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు, తిరుమల ఆయిల్ కేం సంస్థ అందించే సాంకేతిక సహాయం వంటి అంశాలపై రైతులు విశేష స్పందన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ధన్నా యక్ దామోదర్ రావు, పన్నాల రాములు , చిలక సతీష్ , జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా ఉద్యానవన అధికారి జగన్మోహన్ రెడ్డి, మహేష్, వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి పైడితల్లి, కోపరేటివ్ ఎడ్యుకేషనల్ డిఫెన్స్ వెంకటేశ్వర్లు,మేన్గాని శ్రీనివాస్, తోర్రికొండ ప్రభాకర్ ,సీఈవో భూర్గు సంతోష్ వ్యవసాయ అధికారులు, సహకార సంఘం సభ్యులు, తిరుమల ఆయిల్ కేం ప్రతినిధులు, సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని సాధించగలుగుతారు

**- నేటి బాలలే రేపటి దేశ పౌరులు - జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్**



**పెద్దపల్లి,నవంబర్ 14(జనంసాక్షి) :**
శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని సాధించగలుగుతారని, పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగిన శ్రద్ధ వహించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్ సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ పౌరులని అన్నారు. జీవితంలో బాల్యం ఎంతో గొప్పదని, ఇప్పటి నుంచే తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణ నేర్పించి, మంచి విద్యను అందిస్తే వారు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. శీతాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రవి, డాక్టర్ సిరి చందన, జమున, నర్సింగ్, సీనియర్ అసిస్టెంట్ సామంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# బీహార్ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సందర్బంగా సుల్తానాబాద్ బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు



సుల్తానాబాద్,నవంబర్ 14(జనంసాక్షి) :
బీహార్ అసెంబ్లీ,ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి హాజరై మాట్లాడుతు దేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా గెలిచేది నరేంద్రమోది ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వమేనని, తెలంగాణ రాష్ట్రంలో కూడా స్థానిక సంస్థల ఎన్నికలో విజయంసాధించి వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం జెండా ఎగరవేయడం కాయమన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి,నల్ల మనోహర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్,మిట్టపల్లి ప్రవీణ్, ఎల్లేంకి రాజన్న, లంక శంకర్,ఇగోలాపు శ్రీనివాస్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్,వడ్లకొండ మహేష్, ఐలవేనా తిరుపతి,చిట్టావేనా సదయ్య,ఎర్రం సంతోష్, గజాభీమాకర్ పవన్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి,సతీష్ బుర్ర, మల్కా భాగ్యలక్ష్మి, ఆకుల శ్రీనివాస్, దాసరి వెనకటేష్,సాయి,శాలిగంటి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బీహార్ ఎన్నికల్లో గెలుపు సంబరాలు




**సుల్తానాబాద్,నవంబర్ 14(జనంసాక్షి) :**
బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ,సుల్తానాబాద్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం ముందు బీహార్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించినందుకుగాను, టపాసులు కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ,కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు సునీల్ రెడ్డి, బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి,జిల్లా మన్ కీ బాత్ కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ ,జిల్లా నాయకులు మండల నాయకులు, పట్టణ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన యంత్రాన్ని ప్రారంభించిన జీఎం

**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 14 (జనంసాక్షి) :**
సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3లోని షావల్ సెక్షన్‌నందు శుక్రవారం డివిజన్ జీఎం బండి వెంకటయ్య నూతనంగా కొనుగోలు చేసిన షావెల్‌కు ప్రత్యేక పూజలు చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడారు. టాటా ఇటాచీ కంపెనీ వద్ద 6.5క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల యంత్రాన్ని 6.84కోట్లతో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కొత్త యంత్రాలను పూర్తిగా సద్వినియోగ పరుచుకొని గనికి నిర్దేశించినటువంటి లక్ష్యాన్ని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని కోరారు. అందరి కృషి ఉంటేనే సంస్థకి మనుగడ ఉంటుందని, గని యొక్క ఉత్పత్తి ఉత్పాదకత పెరిగినప్పుడే కొత్త యంత్రాల కొనుగోలు చేయవచ్చని, అందరు పూర్తి పనిగంటలు భద్రత ప్రమాణాలు పాటిస్తూ పనిచేసి సింగరేణి సంస్థని లాభాల దిశలో పయనించేందుకు కృషి చేయాలనీ కోరారు. ఓసిపి-3లో అన్ని యునియన్ ప్రతినిధులు, కార్మికులు కలిసి పని చేసి ప్రాజెక్టుని కంపెనీలోనే 2వ స్థానంలో నిలిపినందుకు అభినందించారు. సింగరేణికి మంచి భవిష్యత్తు ఉందని, ప్రమాదాలను నివారిస్తూ, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, యంత్రాల పని గంటలను పూర్తిగా వినియోగించి, కార్మికుడు తన భద్రత తాను చూసుకొని, యంత్రాల భద్రతను కూడా పాటిస్తూ ఏరియాకి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటుజిఎం రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహ్రా, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డిజిఎం ఐఈడి చంద్రశేఖర్, డిజిఎం సర్వే భూక్యా దేశాయి, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ షరీఫ్, పిఓ ఉదయ్ హరిజన్, పిఈ జివి రాజాజి, మేనేజర్ భారత్ కుమార్, షావల్ డిజిఎం నాగేశ్వర రావు, సిఎంఓఏఐ ఎపెక్స్ మెంబర్ పెద్ది నర్సింహులు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ బి. శ్యాంసన్, పిట్ సెక్రెటరీ మహేందర్, సేఫ్టీ ఆఫీసర్ లక్ష్మణ్ రావు, సంక్షేమ అధికారులు సాయికృష్ణ, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ నేత నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి,నవంబర్ 14(జనంసాక్షి) :**
బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ జన్మదిన వేడుకలను శుక్రవారం పెద్దపల్లిలో ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఈ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు కలిసి జన్మదిన కేక్ కట్ చేసి,స్వీట్లు పంపిణీ చేశారు.రాష్ట్ర అధ్యక్షుడికి పెద్దపల్లి బీసీల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేందర్ గౌడ్ నాయకత్వంలో బీసీ సంక్షేమ సంఘం చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో బీసీలకు మరింత న్యాయం జరిగేలా ఆయన చేస్తున్న కృషిని అభినందించారు. మేకపోతుల నరేందర్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఆయన మరిన్ని విజయాలు సాధిస్తూ,బీసీల అభ్యున్నతికి మరింతగా పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చేరళ్లపల్లి సురేష్ గౌడ్,సిరవేణి స్వప్న,కందుల అశోక్ పటేల్,కొమ్ము కర్ణాకర్,గుర్రాల వీరేషం,తాడూరి శ్రీమాన్,బొల్లం భూమేష్,కందుకూరి సత్యనారాయణ ఇతరులు పాల్గొన్నారు.



## కరెంట్ షాక్ తగిలి జారండ్ వాసి మృతి

### మృతిపై పలు అనుమానాలు



**ఆర్మూర్, నవంబర్ 14 ( జనంసాక్షి):**
నిర్మాణం జరుగుతున్న ఇంటి వద్ద కరెంట్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందాడు.ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో జార?ండ్ రాష్ట్రానికి చెందిన పాలిత కుమార లహరి (35) గురువారం ఇంటి నిర్మాణ పనుల్లో భాగంగా కరెంటు పనులు నిర్వహిస్తున్నాడు.ఈ క్రమంలో ప్రమాదవశాత్తు తన చేతిలోని అల్యూమినియం పట్టి బిల్డింగ్ పైన ఉన్న వైర్లకు తాకి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి కింద పడిపోయాడు. కరెంట్ షాక్ కు గురైన వ్యక్తిని ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు.భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ సత్యనారాయణ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు.

**మృతి పై పలు అనుమానాలు..**
రెండు రోజుల క్రితమే జార?ండ్ రాష్ట్రం నుంచి పని నిమిత్తం వచ్చిన జార?ండ్ వాసి సదరు బిల్డింగ్ వద్ద కరెంటు పనులకు రోజువారి కూలీగా చేరాడు. సాధారణంగా బిల్డింగ్ సమీపంలో ఉన్న ఎక్కువ ఓల్టేజ్ ఉన్న వైర్లకు పైపులను బిగించాలంటే విద్యుత్ శాఖ అధికారుల పర్మిషన్ తీసుకోని విద్యుత్ నిలిపివేయాల్సి ఉంటుంది.ఇవేమీ లేకుండానే బిల్డర్ అనుమతితో పనులను సాగించాడు. హై వోల్టేజ్ కారణంగా కరెంట్ షాక్ తగిలి జార?ండ్ వాసి అక్కడకక్కడే మృతి చెందినట్లు తెలిసింది. బిల్డర్ ను తప్పించేందుకు లోపాయి కారి ఒప్పందం జరిగినట్టు తెలుస్తుంది.

## సింగరేణి పాఠశాలలో బాలల దినోత్సవం



**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 14 (జనంసాక్షి) :** సింగరేణి సెక్టార్-3 పాఠశాలలో శుక్రవారం దేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రు జన్మదినమును పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి ఆర్జీ-2 అధికార ప్రతినిధి, పాఠశాల కరెస్పాండంట్ పి. అరవింద్ రావు విచ్చేసి బాలల దినోత్సవం సందర్బంగా నిర్వహించిన ఆటల పోటీలు, వ్యాస రచన, ఉపన్యాస పోటీలతోపాటు, ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్‌లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఎలాంటి దురలవాట్లకు లోను కాకుండా చదువ, ఆట పాటలలో ప్రతిభను కొనసాగిస్తూ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎన్. సుందర్ రావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బచపన్ పాఠశాలలో



యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 14 (జనంసాక్షి) : పారిశ్రామిక ప్రాంతంలోని బచపన్ పాఠశాలలో జవహర్‌లాల్ నేహ్రు జయంతిని పురస్కరించుకుని చిన్నారులు ఫ్యాషన్‌షోలో పాల్గొన్నారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం చిన్నారులకు నృత్యాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హెచ్‌ఎం సుధారాణి మాట్లాడుతూ నేటి పిల్లలే నవ భారత నిర్మాతలని, వారి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా కలిసి పని చెద్దామని సూచించారు. నేహ్రుకు చిన్నపిల్లలంటే ఎంతో అభిమానమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నసీమా బేగం, కావ్య, శృతి, సంది స్రవంతి, మమత, వాసీమా, శైలజ, లతాశ్రీ, హరిక, అనుషా, మాధవి, సంధ్యా, పీఈటీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీవాణి ఉన్నత పాఠశాలలో .**



శ్రీవాణి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్ హాజరై విచిత్ర వేషాధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. ఆనంతరం చిన్నారులు వేసిన గెటప్స్, భద్రకాళి, శివుడు, లక్ష్మీ, పార్వతీ తదితర వేషాధారణలతో ఆకట్టుకున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మానస, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలకు భారతి ఎయిర్టెల్ ఫౌండేషన్ సేవలు ఎనలేనివి..

### -జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య

**వేములవాడ, నవంబర్ 14 (జనంసాక్షి):**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో భారతి ఎయిర్టెల్ ఫౌండేషన్ సేవలు ఎనలేనివని జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య పేర్కొన్నారు. ఫౌండేషన్ కోఆర్డినేటర్ ప్రణీత్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇన్నోవేషన్ కిట్ ను జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ ఇన్నోవేషన్ కిట్ విద్యార్థులలో సృజనాత్మకత తో పాటు శాస్త్ర సాంకేతిక విద్యను పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తులో సాంకేతిక విద్య ఆవశ్యకత ఎంతగానో ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతి ఎయిర్టెల్ ఫౌండేషన్ పాఠశాల ఇంచార్జ్ ప్రవీణ్, ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, సలాం, కోటేశ్వర్, బాలకృష్ణ, హామీద్, జ్యోతి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవం



**వేములవాడ రూరల్, నవంబర్ 14 (జనంసాక్షి):**
వేములవాడ భవిత కేంద్రంలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఉపాధ్యాయురాలు జయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజారత్నం భవిత కేంద్ర చిన్నారులతో కలసి కేక్ కట్ చేసి, చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది రాంప్రసాద్, మంగ, కనకయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.
అలాగే ఎంపీపీఎస్ బాలరాజు పల్లి, జిల్లా పరిషత్ హను మాజీపేట ఉన్నత పాఠశాలల్లో బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. మాజీ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమంలో హనుమాజీపేట ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రావు, బాలరాజు పల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజేశం, ఉపాధ్యాయులు పులి రాంగోపాల్ గౌడ్, ఉపాధ్యాయునికి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఓసిపి-1 ఉపరితల గనిని సందర్శించిన డైరెక్టర్ (ఆపరేషన్స్)

**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 14 (జనంసాక్షి) :**
సింగరేణి రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-1 ఉపరితల గనిని శుక్రవారం డైరెక్టర్ (ఆపరేషన్స్ ) ఎల్.వి.సూర్య నారాయణ సందర్శించారు. ప్రాజెక్టులోని వ్యూ పాయింట్ నుండి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రతా చర్యలు, ప్రణాళికల వివరాలను ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర రావు డైరెక్టర్‌కి వివరించారు. ఆనంతరం ఎస్ఎంఎస్ ప్లాంట్ సందర్శించి ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడం కోసం నడుస్తున్న పనులను పరిశీలించారు. ఆయన వెంట ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి. ఫాంటింగ్, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఉదయ్ భాస్కర్, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, మేనేజర్ పాపయ్య, ఇతర అధికారులు ఉన్నారు.

# "జూబ్లీహిల్స్ గడ్డపై ఎగిరిన కాంగ్రెస్ జెండా"

## కార్యకర్తల్లో జోష్ , కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంబరాలు..

### "తెలంగాణ చౌరస్తాలో .. మంత్రి పొన్నం క్యాంప్ ఆఫీసు" వద్ద మిఠాయిలు పంచి నృత్యాలు చేసిన కాంగ్రెస్ నాయకులు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 14 (జనంసాక్షి):**
జూబ్లీహిల్స్ బై పోల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం రోజు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు మిన్నంటినాయి. జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం వద్ద డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద జూబ్లీహిల్స్ బై ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 25 వేల భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా నగర కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం పట్ల డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ వ్యాపారులకు ప్రయాణికులకు మిఠాయిలు పంచుతూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి పట్ల జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు స్పందించి రెండున్నరలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో నిలిచిన నవీన్ యాదవ్ 25 వేల భారీ మెజారిటీతో గెలిపించి, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు సరైన గుణపాఠం చెప్పారని, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజల తీర్పుతో రాష్ట్రంలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ఈ తీర్పును రాష్ట్ర ప్రజలు తమ తీర్పుగా భావిస్తున్నారని, ఈ గెలుపు వెనుక అభ్యర్థి ఎంపిక ప్రక్రియ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో, మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆయా ప్రాంతాలకు బాధ్యులుగా నియమింపబడిన వారు కార్యకర్తల కృషి ఉందని, ఇదే స్ఫూర్తితో రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానాల్లో విజయ బావుటా ఎగురవేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమాల్లో డీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, నాయకులు కంకణాల అనిల్ కుమార్, అహ్మద్ అలీ, లింగంపల్లి బాబు, రాముడి రాజి రెడ్డి, రాజ్ కుమార్, వెన్నం రజిత రెడ్డి, శరణ్య గౌడ్ ,ఇమ్రాన్, మునిగంటి అనిల్, అబ్దుల్ రెహమాన్, పెద్దిగారి తిరుపతి, దేవేందర్ పటేల్, వాసు, అజీమ్, ముల్కల కవిత, నదీమ్, బొబ్బిలి విక్టర్, సలీముద్దీన్, మేకల నర్సయ్య, గందె కల్పన, గోపాల్ రెడ్డి, కొలగాని అనీల్, శంకర్, హరీశ్, మనోజ్, ఫహద్, తదితరులు పాల్గొన్నారు.







## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యం పూర్తి చేయాలి

### అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం

**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 14 (జనంసాక్షి):**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూర్ నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిని మండలాల వారీగా సమీక్షించారు. పనుల్లో జరుగుతున్న జాప్యంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. గ్రేడింగ్ పూర్తయిన ఇళ్లను వెంటనే ప్రారంభించి లబ్ధిదారులకు అందించాలని అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఇళ్ల నిర్మాణాల దశల ప్రకారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేయాలన్నారు. సాంకేతిక సమస్యలేవైనా ఉంటే వెంటనే వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఈ సమావేశం లో తహసీల్దార్లు టి.నరేందర్ గన్నేరువరం, ఎంఏ ఫారుఖ్ (ఇల్లంతకుంట), కె.శ్రీకాంత్ (బెజ్జంకి), ఎంపీడీఓలు వరలక్ష్మి, ఎన్.ఆర్.మల్హోత్ర, ఏ.శ్రీనివాస్, కె.ప్రవీణ్, వై.శశికళ, మానకొండూర్, శంకరపట్నం మండలాల డెప్యూటీ తహసీల్దార్లు ఎం.సమ్మయ్య, కె.పార్థసారథి, గృహనిర్మాణ సంస్థ సిద్దిపేట జిల్లా పీడీ టి.శ్రీనివాస్, డిప్యూటీ ఈఈలు శంకర్, కె.ముజాఫరుద్దీన్, ఎం.రవళి, పి.శ్రీజా, డి.మహేశ్, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**ఆర్మూర్, నవంబర్ 14 ( జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరిపారు.ముఖ్య అతిథులుగా పాఠశాల జియం గోపాల్ రెడ్డి,డిజియం వెంకట రమణ రెడ్డి,ఏజిఎం శివాజీ,ఆర్అండ్ హెడ్ అశోక్, జోనల్ కోఆర్డినేటర్లు స్వాతి,సంగీత హాజరైనారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రజని మాట్లాడుతూ చాచా నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను జరుపుకుంటామని వివరించారు. ఈ వేడుకలో చిన్నారులు విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా అలరించారు.ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో డీన్ చిన్నరాజు, విపిఎస్ శైలజ,స్రవంతి,ఏవో నవీన్,పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో మహాత్మా జ్యోతిబా పూలే విద్యార్థుల ప్రతిభ

**ఎల్లారెడ్డిపేట, నవంబర్ 14, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతీబాపూలే విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపాల్ కె. వీర ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 11 నుండి 13వరకు సుల్తానాబాద్‌లో జరిగిన మహాత్మా జ్యోతీబాపూలే జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో మా విద్యార్థులు అద్భుత ప్రతిభతో పథకాలను సాధించారన్నారు. కబడ్డీలో మొదటి స్థానం, చెస్‌లో అకీల్ అనే విద్యార్థి రెండవ స్థానం సాధించడం జరిగిందన్నారు. 800 మీటర్ రన్నింగ్‌లో గిరి గోల్డ్ మెడల్ సాధించారని, 400 మీటర్ రన్నింగ్‌లో వంశీ అనే విద్యార్థికి కూడ గోల్డ్ మెడల్ దక్కిందన్నారు. షాట్ పూట్‌లో సంకేత్ అనే విద్యార్థి స్వీల్లర్ మెడల్ సాధింరని, 1500 మీటర్ రన్నింగ్‌లో వివేక్ సీల్వర్ మెడల్, 800 మీటర్ రన్నింగ్‌లో వివేక్ బ్రౌనోజ్ మెడల్, డిస్క్ త్రో లో సంకేత్ అనే విద్యార్థి బ్రౌనోజ్ మెడల్ సాధించారన్నారు. పథకాలు సాధించిన క్రీడాకారులు, రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను, అధ్యాపకులను, పీడి హన్మంత్‌రెడ్డిలను ప్రిన్సిపాల్ కె. వీరప్రభాకర్ అభినందించారు.

## ప్లాట్‌లో పిచ్చిచెట్లు పెరగకుండా..

**- నీరు నిలిచిపోకుండా జాగ్రత్తలు చేపట్టాలి..**

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ అరుణశ్రీ..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
తమ ప్లాట్‌లో పిచ్చిచెట్లు పెరగకుండా నీరు నిలిచిపోకుండా జాగ్రత్తలు చేపట్టాలని..ఖాళీస్థలాల యాజమానులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ కోరారు.పొదలు పెరిగి,మురుగునీరు నిలిచి దోమల పెరుగుదలకు, పందుల ఆవాసాలకు కారణమవుతున్న ఖాళీ స్థలాలను గుర్తించి సదరు ప్లాట్ల యాజమనులకు నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు.నోటీసు అందిన వారం రోజుల్లోగా శుభ్రంగా ఉంచుకోలేని పక్షంలో వారిపై తెలంగాణ మునిసిపాలిటీల చట్టం-2019 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## నామకరణ మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే

**ముత్తారం నవంబర్ 14 (జనంసాక్షి)**
ముత్తారం మండలం ఓడేడ్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పూదరి మహేందర్ మనువాడి నామకరణ మహోత్సవం శుక్రవారం గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,పిఏసిఎస్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ నాయకులు పాపారావు,సదానందం,రవి, దామోదర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.





### అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో
## నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు

**మల్లాపూర్,నవంబర్14 (జనంసాక్షి)**
మల్లాపూర్ మండల కేంద్రంలో ని భారత్ మాత విగ్రహం వద్ద జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపొందడంతో అఖిల భారత యాదవ మహాసభ మల్లాపూర్ మండల అధ్యక్షుడు సంగ గంగరాజం ఆధ్వర్యంలో మండల యాదవ సోదరులు బనసంచాలు పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నరుఈ కార్యక్రమంలో రాజగంగారాం, మల్లేష్,రాజేందర్, మల్లయ్య, రాజేష్, రాజేందర్, కొమురయ్య, అనిల్,సంతోష్, సందీప్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ పరీక్షలు

**కమ్మర్పల్లి14నవంబరు (జనంసాక్షి)**
మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ వద్ద శుక్రవారం రోజున డయాబెటిక్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కమ్మర్పల్లి ఆధ్వర్యంలో ఫ్రీ డయాబెటిక్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని లైన్స్ క్లబ్ అధ్యక్షులు లుక్కా గంగాధర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ టెక్నీషియన్ చిలివేరి పవన్ దయాబెటిక్ పరీక్షలు సుమర్ 130 మంది చేశారు. ప్రపంచంలో ప్రజలను పట్టిపీడిస్తున్న దయాబెటిస్ వ్యాధిని అరికట్టాలంటే అందరూ మానసిక ఉల్లాసంతో ఉండాలని,అలాగే ప్రతిఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారి షుగర్ టెస్ట్ చేసుకోవడం ద్వారా వారి యొక్క డైట్ ను కంట్రోల్ చేసే అవకాశం ఉంటుందని సూచించారు.శారీరిక శ్రమ సంపూర్ణమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఈ వ్యాధిని నియంత్రించే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి రేవతి నలిమెల గంగాధర్,క్యాషియర్ తెడ్డు రమేష్,చింత ప్రదీప్,సుంకరి విజయ్ కుమార్, జగన్,రాహుల్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.




### ఘనంగా బాలల దినోత్సవం..



ముత్తారం నవంబర్ 14(జనంసాక్షి ) భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శు క్రవారం రోజున ముత్తారం మండలంలోని మచ్చుపేట ప్రాథమిక పాఠశాల పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ పాఠ్యాంశాలను బోధించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు కలెక్టర్లు, డీఈవో, ఎంఈవో, సైనికుల వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## బైపాస్ రహదారి లో వినూత్న రీతిలో నిరసన

మల్లాపూర్, నవంబర్ 15(జనంసాక్షి)



మండల కేంద్రం కు చెందిన ఏనుగు వెంకట్ రెడ్డి అనే సామాజిక కార్యకర్త మల్లాపూర్ లో బైపాస్ రహదారి లో వినూత్నం గా నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రం లో గత కొన్ని నెలలు గా ఆర్.టీ. సీ బస్సులు బైపాస్ రహదారి గుండా వెళ్లడం లేదు అని, మట్టి రోడ్డు లో తారు రోడ్డు వేయాలని, వడ్డెర కాలనీ కి చెందిన ప్రయాణికులు బస్సు కోసం కిలోమీటర్ దూరం నడిచి రావడం ఇబ్బంది గా మారిందని, బైపాస్ రోడ్ లో హై లెవల్ వంతెన నిర్మించాలని ఒంటి కాలుపై నిల్చొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేసారు. అధికారులకు పలు మార్లు విన్నవించుకున్నప్పటికి సమస్యలపై పట్టించుకోవడం లేదు అని వాపోయారు..ఇకనైనా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన సంఘంతీసుకోవాలని అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు

మంథని, (జనంసాక్షి) :



పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో లోక్య పాండు రంగారావు మరణించగా శుక్రవారం వారి పార్థీవ దేహాన్ని కి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మంథని పట్టణంలో రవికంటి సాయి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే కమాన్ పూర్ మండల కేంద్రంలో గంధం స్రవంతి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాగారం గ్రామంలో ఇట్టవేన రాజమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు.

## దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన శక్తిగా సహకార సంఘాలు
### సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని, (జనంసాక్షి) :**



సహకార సంఘాలు దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన శక్తిగా అవతరించాయని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. సహకార వారోత్సవాల్లో భాగంగా శు క్రవారం మంథని సహకార సంఘం కార్యాలయ ఆవరణలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో సహకార సంఘాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నెహ్రూ జన్మదినం సందర్భంగా నవంబర్ 14 నుంచి ఈ నెల 20వ తేదీ వరకు సహకార వారోత్సవాలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ సారి సహకార సంస్థల ద్వారా ఆత్మ నిర్భర భారత్ అనే అంశంపై సహకార వారోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి - మొండయ్య, దేవళ్ల విజయ్ కుమార్, నాయకులు బెజ్జంకి డిగంబర్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



## జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘంలో 72వ వార్షికోత్సవ కార్యక్రమం..

**జమ్మికుంట, నవంబర్ 14 (జనం సాక్షి):**
నవంబర్ 14 నుండి 20 వరకు జరిగే 72 వ సహకార సంఘాల వార్షికోత్సవాలలో భాగంగా జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు పొనగంటి సంపత్ ఆధ్వర్యం లో సహకార సంఘంలో శుక్రవారం నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల & జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో రవీందర్,అకౌంటెంట్ తిరుపతి, సిబ్బంది, డైరెక్టర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు..

### గాంధీ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..



**గంభీరావుపేట నవంబరు 14 (జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట కేంద్రంలోని గాంధీ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారతదేశ తొలి ప్రధానమంత్రి స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలను బోధించారు. నేటి బాలలే భావి భారత పౌరులను ఉపాధ్యాయుల పేర్కొన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదులలోనే రూపొందుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు...

## జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



**మల్లాపూర్, నవంబర్15 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లాకిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి మాట్లాడుతూ గురువుగారు జయంతి వేడుకలు పురస్కరించుకుని భారతదేశం మొట్ట మొదటి ప్రధాని ప్రధానిగా దేశ అభివృద్ధిలో రంగంలో విద్య, వైద్యం ప్రాజెక్టు చాలా సంక్షేమ పథకాలను భారత ప్రజలకు అందించడం జరిగింది అలాంటి మహనీయుని జన్మదిన వేడుకల్లో పాల్గొనడం లో ఎంతో ఆనందంగా ఉంది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, నల్ల రాజన్న ఎక్స్ ఎంపీపీ ఈట్టిది నారాయణరెడ్డి, సిరిపురం రవీందర్, బండారి రమేష్, మాట్ల సోమయ్య ఎర్ర భూమయ్య సుతుపల్లి రాజాము, పెరుమాల రాజేందర్ గౌడ్ బద్దం సుధాకర్ పంజరం మల్లేశం ఇసపెల్లి రాఘవులు పుంద్ర లక్ష్మారెడ్డి గోపిడి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.